జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం- ప్రజల కోసం
నిజామాబాద్
గురువారం 23 మే 2024 పేజీలు 8



రాష్ట్రంలో రైతులు పండించే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చే పథకాన్ని వచ్చే వానా కాలం సీజన్ నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖరీఫ్‌లో సన్న రకం వరి సాగు గణనీయంగా పెరిగనున్నది. సాధారణ వరి సాగు విస్తీర్ణం కన్నా అదనంగా 15 నుంచి 20 శాతం పెరగవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సాధరణంగా ఖరీఫ్‌లో వరిసాగు 80 నుంచి 82 శాతం ఉంటుంది.

# సన్నాల వైపు చూపు




3 లో..

- ఉమ్మడి జిల్లాలో పెరగనున్న సాగు
- క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటనతో రైతుల్లో ఉత్సాహం
- వానాకాలంలో సన్నాల సాధారణ సాగు 7.87లక్షల ఎకరాలు
- అదనంగా 1.85 లక్షల సాగుకు అవకాశం
- తెలంగాణ సోనా రకానికి పెరగనున్న మరింత డిమాండ్
- విత్తనాల సరఫరాకు ఇప్పటి నుంచే సన్నాహాలు
- త్వరలో అన్నదాతలకు అవగాహన సదస్సులు

### రుద్రూర్‌లో విచ్చల విడిగా

## కందకాల కబ్జాలు

**- కనుమరుగవుతున్న కందకాలు - ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కబ్జా దారులు**

**రుద్రూర్, మే 22 (ప్రజాజ్యోతి):** ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసేస్తారు.. అసైన్డ్, చెరువు శిఖం, కందకం.. అనే తేడా ఉండదు.. ఆక్రమించడం, వెంచర్లు వేయడం, ప్లాట్లు చేసి విక్రయించడం బహిరంగ రహస్యమైనా అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో మండల కేంద్రంలో గల ప్రభుత్వ స్థలాలు, చారిత్రక కందకాలు కనుమరుగ వుతున్నాయి. రుద్రూర్ మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తు యథేచ్ఛగా కందకాలను కబ్జా చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు..

మిగతా 2లో...






## నేటి నుంచి ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ క్యారమ్స్ టోర్నమెంట్

**నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 22:** నిజామాబాద్ లోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో క్యారం స్వర్ణోత్సవ వేడుకలు–ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూట్, వెటరన్ నేషనల్ (పురుషులు, మహిళలు) టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఇంటర్నేషనల్ క్యారమ్ అసోసియేషన్ సెక్రటరీ వి డి నారాయణ బుధవారం స్థానిక నవభారతి గ్లోబల్...

మిగతా 2లో...

# గాలివానకు నేలకొరిగిన భారీ వృక్షం



సిరికొండ, మే 22 (ప్రజా జ్యోతి) శ్రీనివాస్ మండలంలోని తాళ్ల రామడుగు గ్రామంలో బుధవారం సాయంత్రం 6 సమయంలో గాలి వాన విపరీతంగా రావడంతో భారీ వృక్షం అంబేద్కర్ విగ్రహం సమీపంలో నేలకొరగడంతో గ్రామస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. అనంతరం గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఈదురు గాలులు వర్షాలతో వృక్షాలు నేలమట్టం కావడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇండ్ల పైన పడితే ఇల్లులు నేలమట్టమవుతాయని వారన్నారు ఇట్టి విషయం అధికారులకు తెలియపరచడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వర్షాలు ఈదురుగాలులు వచ్చేటప్పుడు ఇండ్ల లోపల ఉండాలని బయట తిరగవద్దు అని సూచించారు.

# రుద్రూర్‌లో విచ్చల విడిగా కందకాల కబ్జాలు

**- కనుమరుగవుతున్న కందకాలు - ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కబ్జా దారులు**

రుద్రూర్, మే 22 (ప్రజా జ్యోతి) : ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా చేసేస్తారు.. అసైన్డ్, చెరువు శిఖం, కందకం.. అనే తేడా ఉండదు.. ఆక్రమించడం, వెంచర్లు వేయడం, ప్లాట్లు చేసి విక్రయించడం బహిరంగ రహస్యమైనా అధికారులు పట్టనట్లు వ్యవహరించడంతో మండల కేంద్రంలో గల ప్రభుత్వ స్థలాలు, చారిత్రక కందకాలు కనుమరుగవుతున్నాయి. రుద్రూర్ మండల కేంద్రంలో కొందరు వ్యక్తులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తు యథేచ్ఛగా కందకాలను కబ్జా చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.. చెరువులోని పూడికతీత మట్టిని ట్రాక్టర్ ల ద్వారా కందకాల స్థలాల్లో వేస్తూ కందకాలను కబ్జా చేస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు.



**- కళ్లముందే కందకాల కబ్జాలు**

కందకాల ఆక్రమణ కళ్లముందే యథేచ్ఛగా సాగుతోంది. గ్రామం ల్లోని పలు వార్డుల్లో ఉన్న ఈ కందకాలపై కబ్జాదారుల కన్నుపడింది. రాజకీయంగా, ఆర్థికంగా పలుకుబడి, ఒత్తిళ్లను అవకాశంగా మలచుకొని సొంతం చేసుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రాచీన ఆనవాళ్లకు నెలవైన కందకాలను కబ్జా చేస్తున్న అధికారులు అడ్డుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. కబ్జా దారులు కందకాలను కబ్జా చేస్తున్నా కూడా అధికారులు పట్టించుకోకుండా నిద్ర మత్తులో మునిగితేలుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- కనుమరుగవుతున్న కందకాలు**

చారిత్రాత్మకంగా ఎంతో ప్రాముఖ్యత ఉన్న రుద్రూర్ మండల కేంద్రంలో కందకాల పాత్ర ఎంతో కీలకం. కొంతమంది అక్రమార్కుల స్వార్థంతో ఈ కందకాలు ఆక్రమణకు గురవుతున్నాయి. కొన్నిచోట్ల ఇవన్నీ ఆనవాళ్లను సైతం కోల్పోయాయంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చు.. కందకాలు, శిఖం భూములు మెల్లమెల్లగా అన్యాక్రాంతం అవుతున్నాయి. అయినా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

# నేటి నుంచి ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ క్యారమ్స్ టోర్నమెంట్.




నిజామాబాదు అర్బన్ ప్రజాజ్యోతి మే 22: నిజామాబాద్ లోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాలలో క్యారం స్వర్ణోత్సవ వేడుకలు– ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూట్, వెటరన్ నేషనల్ (పురుషులు, మహిళలు) టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఇంటర్నేషనల్ క్యారమ్ అసోసియేషన్ సెక్రటరీ వి డి నారాయణ బుధవారం స్థానిక నవభారతి గ్లోబల్ స్కూల్లో నిర్వహించిన ప్రెస్ మీట్ లో తెలిపారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్యారమ్ అసోసియేషన్ స్వర్ణోత్సవ వేడుకలలో భాగంగా ఆల్ ఇండియా ఇంటర్ ఇన్‌స్టిట్యూట్ టోర్నమెంట్, నేషనల్ వెటరన్ టోర్నమెంట్ స్త్రీ పురుషులు మే 23 నుండి 26వ వరకు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా కేరళ అసోసియేషన్ సెక్రెటరీ స్టేట్ కారం అసోసియేషన్ ప్రెసిడెంట్ భారతి నారాయణ , కె సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్‌కు అనుబంధంగా ఉన్న దాదాపు 20 ప్రసిద్ధ సంస్థలు పాల్గొంటున్నాయి అని, ప్రతి సంస్థ నుండి 6 గురు పురుషులు, 6 గురు మహిళలు అల 150 నుండి 200 మంది పాల్గొంటున్నారు అని అన్నారు. వెటరన్ మెన్ అండ్ ఉమెన్ నేషనల్స్‌లో ప్రతి రాష్ట్రం నుండి ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళా క్రీడాకారులు దాదాపు 100 మంది పాల్గొంటున్నారు. వచ్చిన క్రీడాకారులకు, అధికారులకు లాడ్జింగ్, బోర్డింగ్ సదుపాయం కల్పించామని అన్నారు. తెలంగాణక క్యారమ్ అసోసియేషన్ ద్వారా ఆల్ ఇండియా క్యారమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ నవ్య భారతి గ్లోబల్ స్కూల్‌లో నిర్వహిస్తున్నామని, క్యాట్ ప్రెసిడెంట్ కె.సంతోష్ కుమార్, వైస్ చైర్మన్‌గా నిజామాబాద్ లో హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన స్పాన్సర్ గా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పరికరాలు మీడియా పార్టనర్లుగా సిన్కోడ్ సహకారం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటిసారిగా 350 నుండి 400 మంది భారీ బృందంతో పాల్గొనడం జరుగుతుందని అంతేకాకుండా ఈ క్రీడ లో అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన ఛాంపియన్లు, ప్రపంచ, జాతీయ, ఆసియా ఛాంపియన్‌లతో సహా భారతదేశం నుండి అగ్రశ్రేణి క్రీడాకారు లు పాల్గొంటున్నారు. స్వర్ణోత్సవం సందర్భంగా మొదటి సారిగా తెలంగాణలో కార్యక్రమము నిర్వహించబడింది తెలంగాణ క్యారమ్ అసోసియేషన్ జూబ్లీ సెలబ్రేషన్ నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శోభన్ రాజ్, జీఎస్ క్యాట్, ట్రెజరర్, ఏఐసిఎఫ్ టోర్నమెంట్ వైస్ చైర్మన్ ఎస్.మదనరాజ్, తెలంగాణ వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు

# సారూ జరఇదర్ దేకో

**- అస్తవ్యస్తంగా మురికి కాలువలు**

**- పట్టించుకోని అధికారులు - గాడి తప్పిన పంచాయతీ పాలనా**




రుద్రూర్, మే 22 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ మండల కేంద్రంలోని జేయన్సీ కాలనీ 13వ వార్డులో మురికి కాలువలు అస్తవ్యస్తంగా తయారయ్యాయి. మురికి కాలువల్లో చెత్త చెదారం పేరుకుపోయి దోమలు వ్యాప్తి చెంది పలు రోగాల భారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. ఈ మురికి కాలువల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పంచాయతీ పాలనా గాడి తప్పిందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# రానున్న స్థానిక ఎన్నికల్లో పార్వతి మురళి బరిలో దిగానున్నారా

**- ఆగష్టు మొదటి వారంలో జరుగబోయే స్థానిక ఎన్నికల్లో**

**రుద్రూర్ మండలంలో కమలం వికసించబోతుందా**




రుద్రూర్, మే 22 (ప్రజా జ్యోతి) : రుద్రూర్ గ్రామానికి చెందిన విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసారక్ పార్వతి మురళి జరుగబోయే స్థానిక ఎన్నికల్లో ఏ పదవికి పోటీ చేయనున్నారు.. సర్పంచ్ కా లేదా జడ్పీటీసీ కా?.. గత 20 సంవత్సరాలుగా ఆయన జీవితం మొత్తం హిందూ ధర్మం కొరకు అంకితం చేశారు. ఈ ప్రయాణంలో ఆయన ఎంతో మందికి దగ్గరయ్యారు. దాదాపుగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఆయనకు ఒక గుర్తింపు క్రియేట్ చేసుకున్నారు. అయితే మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో జనాలు ఎక్కువగా బీజేపీ వైపే మొగ్గు చూపించారు. బీజేపీ అధిష్టానం ఆయనకు అవకాశం ఇస్తే తనదైనా శైలిలో సత్తా చాటుకునేందుకు సిద్ధంగా ఉన్నారని రుద్రూర్ మండలంలో చర్చనీయంశంగా మారింది. యువత ఆయనకు పెద్ద ఎత్తున మద్దతుగా ఉన్నట్లు తెలుస్తుంది.

# వైద్యం కోసం ప్రభుత్వం ఆసుపత్రులను ఆశ్రయించే వారికి సరైన చికిత్సలు అందించాలని వైద్యులు సిబ్బంది సమయం పాలన



బోధన్ మే22(ప్రజా జ్యోతి ) వైద్యం కోసం ప్రభుత్వం ఆసుపత్రులను ఆశ్రయించే వారికి సరైన చికిత్సలు అందించాలని వైద్యులు సిబ్బంది సమయం పాలన పాటించాలని లేకపోతే శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు. బోధన్ సబ్ డివిజన్ పరిధిలోని పెగడపల్లి సాలూర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా వైద్యాధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రులపై అనేక ఆరోపణలు రావడం పై జిల్లా వైద్యాధికారి స్పందించి ఆసుపత్రుల పనితీరును పరిశీలించారు. ఆస్పత్రులలో టిఆర్ఎస్ తో పాటు ఫ్లూయిడ్స్ తప్పకుండా అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు.ప్రసూతి వైద్య చికిత్సలను మెరుగుపరచాలని ప్రభుత్వ ఆసుపత్రిలో నార్మల్ డెలివరీ సంఖ్యను మరింత పెంచాలని జిల్లా వైద్యాధికారి ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు సరైన వైద్యం అందించి, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకాన్ని కలిగించాలన్నారు. ఆయన వెంట డిప్యూటీఎంహెచ్వో డాక్టర్ విద్య, సిబ్బంది రవి తదితరులు ఉన్నారు.

### చెరువులను సంరక్షించాల్సిన నీటి పారుదల శాఖ అధికారులు వాటిలో మొరం తవ్వకాలను చేపడుతున్న స్పందించడం లేదు



**బోధన్ మే22(ప్రజా జ్యోతి )** : చెరువులను సంరక్షించాల్సిన నీటి పారుదల శాఖ అధికారులు వాటిలో మొరం తవ్వకాలను చేపడుతున్న స్పందించడం లేదు.చెరువుల పూడిక తీత పనులను ఉపాధి హామీ కూలీలతో చేపడుతున్నప్పటికి కొన్ని చోట్ల యంత్రాల సహాయంతో ఇష్టారాజ్యం గా తవ్వకాలను చేపడుతున్నారు.సాలురా మండల కేంద్రంలోని చెరువు లో చేపడుతున్న తవ్వకాల పై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు మౌనం పలు అనుమానాలు దారితీస్తుంది. చెరువు లలో కుంటలలో పూడిక పనులు చేపట్టాలటే నీటిపారుదల శాఖ అధికారులు తగిన విధి విధానాలను రూపొందించాల్సి ఉంటుంది. చెరువు కట్ట పటిష్టత పై ప్రభావం, నీటి నిల్వలు వంటి అంశాలను దృష్టి లో ఉంచుకొని పూడిక తీత పనులను చేపట్ట వలసి ఉంటుంది. విచ్చల విడిగా పూడిక పనులు చేపట్టడం ద్వారా కొన్ని చెరువు లలో నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఇందుకు విరుద్ధం గా ఇరిగేషన్ అధికారులు చెరువు పూడిక పనులకి శ్రీకారం చుట్టారు. యంత్రాల సహకారం తో పెద్ద ఎత్తున మట్టి తరలింపు పనులను చేపట్టారు. చెరువు లలో లో లోతైన గుంతలు తవ్వుతున్నారు. పలువురు రైతులు ఫిర్యాదు చేసినప్పటికీ నీటి పారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు స్పందిచడం లేదు. నీటిపారుదల శాఖ అధికారి లోక్యా నాయక్ కు సమాచారం ఉన్నప్పటికీ తగిన విధంగా చర్యలు తీసుకోవడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు

## ముమ్మరంగా సాగు సన్నద్ధం

**మే 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం**

**విత్తనాలు నాటేందుకు దుక్కులు దున్నుతున్న అన్నదాతలు**

**అక్కన్నపేట/గజ్వేల్ మే 22:**
వానాకాలం ప్రారంభమవుతుండడంతో రైతులు పునాస సాగుకు అన్ని సిద్ధం చేసుకుంటున్నారు. ఈ ఏడాది ముందుగానే వర్షాలు కురుస్తుండడంతో రైతులు దుక్కులు దున్నుతున్నారు. కొందరు రైతులు కృత్తిక కార్తె విత్తనాలు వేశారు. ఈ సమయంలో విత్తనాలు వేస్తే వచ్చే వానాకాలంలో పంట ముందే చేతికొస్తుంది. అలాగే రెండో పంట సాగు చేసుకోవచ్చని కూడా కొందరు ముందే విత్తనాలు వేసేందుకు ఆసక్తి చూపుతారు. అలాగే మే 25 నుంచి రోహిణి కార్తె ప్రారంభం కానున్న నేపథ్యంలో విత్తనాలు వేస్తే పంటలకు ఎలాంటి చీడపీడలు రాకుండా పంట దిగుబడి ఎక్కువ వస్తుందని రైతుల నమ్మకం. జిల్లాలో వరి పంటతో సాగు పత్తి, మొక్కజొన్న, కంది పంటలను వేస్తారు. జిల్లాలో సుమారు మూడు లక్షలకు పైగా ఎకరాల్లో పత్తిసాగయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం పత్తి, మొక్కజొన్న సాగు పంటల కోసం రైతులు భూమిని చదును చేసుకునే పనుల్లో నిమగ్నమయ్యారు. జిల్లాలో ముందస్తుగా వర్షాలు కురవడంతో అన్ని గ్రామాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. పత్తి కట్టే తీసి కాల్చడం, భూమిలో కోడెరువు చల్లుకోవడం, ట్రాక్టర్లతో భూమిని చదును చేసుకునే పనులు జోరందుకున్నాయి. భూమి దున్నడానికి అనువైన సమయం కావడం వల్ల రైతులు ట్రాక్టర్లతో, ఎడ్లతో గొర్రు దున్నే పనులు చేపడుతున్నారు. ఉదయం, సాయంత్రం రైతులు పొలం పనుల్లో నిమగ్నమై వ్యవసాయ పనులు చేస్తున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు ఎరువులు, విత్తనాలు సిద్ధం చేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. హుస్నాబాద్ డివిజన్‌లోని అక్కన్నపేట, కోహెడ, హుస్నాబాద్, బెజ్జంకి మండలాల్లో ఎక్కువగా రైతులు ఆరుతడి పంటల సాగుపై ఆసక్తి చూపుతారు. మొక్కజొన్న, కంది, పచ్చజొన్న, నువ్వులు, బబ్బర, పెసరుతో పాటు ఇతర ఆరుతడి పంటలు సాగు చేస్తారు. వానాకాలం ప్రారంభం ముందే విత్తనాలు వేస్తే వారం, పది రోజులకు ఒకసారి వర్షం పడిన పంట చేతికి వస్తుంది.

# సన్నాల వైపు చూపు

**- ఉమ్మడి జిల్లాలో పెరగనున్న సాగు - క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటనతో రైతుల్లో ఉత్సాహం**

**- వానాకాలంలో సన్నాల సాధారణ సాగు 7.87లక్షల ఎకరాలు**

**- అదనంగా 1.85 లక్షల సాగుకు అవకాశం - తెలంగాణ సోనా రకానికి పెరగనున్న మరింత డిమాండ్**

**- విత్తనాల సరఫరాకు ఇప్పటి నుంచే సన్నాహాలు - త్వరలో అన్నదాతలకు అవగాహన సదస్సులు**



హనుమకొండ, మే 21: రాష్ట్రంలో రైతులు పండించే సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చే పథకాన్ని వచ్చే వానా కాలం సీజన్ నుంచే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఖరీఫ్‌లో సన్న రకం వరి సాగు గణనీయంగా పెరిగనున్నది. సాధారణ వరి సాగు విస్తీర్ణం కన్నా అదనంగా 15 నుంచి 20 శాతం పెరగవచ్చునని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. సాధరణంగా ఖరీఫ్‌లో వరిసాగు 80 నుంచి 82 శాతం ఉంటుంది. రబీలో దొడ్డు రకాలనే రైతులు ఎక్కువగా సాగు చేస్తారు. ఖరీఫ్‌లో నీటి అందుబాటు, సానుకూల వాతావరణం దృష్ట్యా రైతులు సహజంగానే సన్న రకం వరి సాగు వైపు ఎక్కువ చూపుతారు. దీనికితోడు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ప్రకటించడంతో సహజంగానే రైతులు సన్నాల సాగును మరింత ఎక్కువ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

**9.27లక్షల ఎకరాల్లో వరి సాగు**

ఉమ్మడి వరంగల్ సాగు ప్రణాళికలను వ్యవసాయ శాఖ అప్పుడే సిద్ధం చేసింది. ఇందులో భాగంగా వరిసాగు ప్రతిపాదనలను కూడా రూపొందించింది. దీని ప్రకారం వచ్చే వానాకాలంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 9.27 లక్షల ఎకరాల మేర వరి సాగు కావచ్చునని అంచనా వేసింది. హనుమకొండ జిల్లాలో 1.48 లక్షలు, వరంగల్ జిల్లాలో 1.35 లక్షలు, జనగామ జిల్లాలో 2.10 లక్షలు, మహబూబాబాద్ జిల్లాలో 2.17 లక్షలు, ములుగు జిల్లాలో 1.12 లక్షలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 1.05 లక్షల ఎకరాల్లో వరి సాగు ప్రతిపాదనలు ప్రణాళికల్లో పొందుపరించారు. అయితే ఎప్పుడైనా సాధారణంగా ఈ మొత్తంలో సన్నరకాల సాగు 7.41 లక్షల మేరకు ఉంటుంది. మిగతాది దొడ్డు రకం. అయితే రూ.500 బోనస్ ప్రకటనతో సీన్ రివర్స్ కానున్నది. వచ్చే వానాకాలం సీజన్‌లో సన్నరకాల సాగు అదనంగా 15 నుంచి 20 శాతం 1.85 లక్షల ఎకరాలు పెరగవచ్చునని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ఇంతకన్నా ఎక్కువే ఉన్నా ఆశ్చర్య పోనక్కర లేదని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. అంటే ఈ లెక్కన ఖరీఫ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సన్నాల సాగు మొత్తంగా 9.26 లక్షల ఎకరాలు ఉండవచ్చునని చెబుతున్నారు. దీనిని బట్టి చూస్తే దొడ్డు రకాల సాగు దాదాపు ఉండకపోవచ్చునని భావిస్తున్నారు. ఒక వేళ స్థానికంగా ఉండే అననుకూల పరిస్థితులు, అనివార్యకారణాలు, మరింత పెరిగే వరిసాగు విస్తీర్ణం దృష్ట్యా దొడ్డు రకం సాగు లక్ష నుంచి లక్షా 50వేల ఎకరాల మేరకు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఎకరాకు వరి దొడ్డురకం 24 నుంచి 25 క్వింటాళ్ల వరకు వస్తే సన్న రకం 20 నుంచి 22 క్వింటాళ్లు వస్తుంది. ప్రస్తుతం మద్దతు ధర సన్నరకం రూ.2203. దొడ్డు రకం రూ.21.83 చెల్లిస్తున్నారు. సన్న, దొడ్డు రకం ధాన్యం మద్దతు ధర రూ.20 మినహా పెద్దగా తేడా ఏమీ లేదు. అయితే సన్న రకం వడ్డకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయంవల్ల రైతుకు సన్నరకం వడ్లకు ఎకరానికి అదనంగా రూ.11వేల వరకు లభిస్తాయి. అందువల్ల ఖరీఫ్‌లో సన్నరకం సాగుకే అన్నదాత ఎక్కువ మొగ్గుచూపడం ఖాయంగా కనిపిస్తోంది. దీనికితోడు ఇప్పటికే బియ్యం ధరలకు రెక్కలు రావడంతో ఉమ్మడి జిల్లాలో గత ఖరీఫ్, రబీ సీజన్‌లో వరి సాగు గణనీయంగా పెరిగింది. ఇప్పుడు ప్రభుత్వం సన్నబియ్యం సాగు చేసే రైతులకు అదనంగా మరో రూ.500బోనస్ ఇవ్వనుండడంతో సన్న రకాల సాగు మరింత పెరిగే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారు లతోపాటు హాస్టళ్లకు, మధ్యాహ్న భోజనానికి సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించింది. అయితే డిమాండ్‌కు తగ్గ సన్న బియ్యం అందుబాటులో లేకపోవడంతో ఇతర రాష్ట్రాల నుంచి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీన్ని అధిగమిం చేందుకు స్థానిక రైతులను ప్రోత్సహించి సన్నధాన్యం సాగుపెంచాలని భావిస్తోంది.

**దిగుబడి తగ్గినా..**

సాధారణంగా సన్నరకాల సాగులో రిస్క్ కాస్త ఎక్కువే. పైగా దొడ్డు రకాలతో పోలిస్తే వరి సన్నాలకు దిగుబడి తక్కువ. దొడ్డు రకాలు సగటున ఎకరానికి 30 నుంచి 35 బస్తాల వరక దిగుబడి వస్తుంది. అదే సన్నరకాలైతే ఎకరానికి సగటున రెండు నుంచి మూడు క్వింటాళ్ల దిగుబడి తక్కువగా ఉంటుంది. దొడ్డు రకాలతో పోలిస్తే సాగు సమయం ఎక్కువ. దీనితో పాటు చీడపీడల బెడద ఎక్కువగా ఉంటుంది. అయితే ధర విషయానికి వచ్చే సరికి సన్నాలకు విపరీతమైన డిమాండ్ ఉంటోంది. దొడ్డు రకాలతో పోలిస్తే సన్న రకాలకు క్వింటాల్‌కు ప్రైవేటు మార్కెట్‌లో రూ.500 నుంచి రూ.600 అధిక ధర లభిస్తోంది. సన్నాలకు ఇప్పుడు మా ర్కె ట్‌లో క్వింటాల్ రూ.2500పైగా అమ్మకం అవుతున్నాయి. మార్కెట్ వరకు తీసుకువెళ్లకుండానే పొలాల వద్దనే ప్రైవేటు వ్యా పారులు ఎక్కువ ధర చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. దీనికితోడు ఇంటి అవసరాలకు కొత్త ధాన్యాన్ని రైతు తీసిపెట్టుకుంటున్నాడు. దీనితో ప్రభుత్వానికి అవసరమైన సన్న బియ్యం మార్కెట్‌లో దొరకడం లేదు. ఈ కారణంగా ప్రభుత్వం సన్న రకాలకు బోనస్ ఇవ్వాలని నిర్ణయించింది.

**సన్నరకాల విత్తనాలకు డిమాండ్**

సన్నాలకు రూ.500 బోనస్ ఇవ్వా లన్న నిర్ణయంవల్ల సాగులో చోటు చేసుకునే మార్పులు, చేర్పులను దృష్టిలో పెట్టుకొని వ్యవసాయ శాఖ సాగు ప్రణాళికలను సవరించే పనిలో పడింది. సన్నాల సాగు విస్తీర్ణం పెరిగే అవకాశాలున్న నేపథ్యంలో ఆ మేరకు విత్తనా లను అందుబాటులో ఉంచే దిశగా అధికారులు అప్పుడే దృష్టి సారిస్తున్నారు. మార్కెట్‌లో సన్నరకం వరి విత్తనాలు చాలినంత మేరకు అందుబాటులో ఉంచేలా సన్నాహాలు చేస్తున్నారు. సన్నాల్లో 20కిపైగా రకాలు ఉన్నాయి. వీటిలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో తెలంగాణ సోనాకు మంచి డిమాండ్ ఉంది. బీపీటీ, సాంబమసూరి, ఆమన్, కూనారం 1618 తదితర రకాలను కూడా రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారు. బిపీటి 5204 (సాంబ మషూరి) ఎంటీయూ-1001 (విజేత), బీపిటి-3291 (సోనామషూరి) ఎంటీయూ-1010 (కాటన్ దొర సన్నాలు), ఎస్-ఎల్‌ఆర్-115 (సర్ణముఖి), జ్జయల్-1798 (జగిత్యాల సన్నాలు), ఎంటీయూ-7029 (స్వర్ణ), డబ్ల్యుజీఎల్-20471 తెల్లహంస మొదలైన రకాల పట్ల రైతులు ఎక్కువ మొగ్గుచూపనున్న దృష్ట్యాఈరకం విత్తనాలకు వచ్చే వానాకాలంలో సీజన్‌లో డిమాండ్ బాగా పెరిగే అవకాశాలు లేకపోలేదు.